***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 25 ఫిబ్రవరి, 2021.

**విశాఖ ఉక్కు విక్రయం ఆలోచన విరమించుకోవాలి**
**వామపక్షాలు డిమాండ్**

ప్రజల ఆందోళనను, మనోభావాలను పరిగణనలోనికి తీసుకోకుండా విశాఖ స్టీలు అమ్మకానికి విధి విధానాలు రూపొందించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం వేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. తక్షణమే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

రాష్ట్రవ్యాపితంగా వివిధ తరగతుల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు విశాఖ ఉక్కు విక్రయాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల నాయకత్వాన గత కొద్ది రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విక్రయాన్ని వ్యతిరేకిస్తూ లేఖ కూడా వ్రాసింది. తెలుగు ప్రజలను అడుగడుగునా అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు అమ్మకానికి మంత్రులు, అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం రాష్ట్రానికి ద్రోహం చేయడమే. కార్మికులు, ప్రజలు చేస్తున్న ఉద్యమాలను, ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలు గర్హనీయం. వెంటనే కేంద్రం ఈ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కుకు స్వంత గనులు కేటాయించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం మొండిగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అందర్నీ కలుపుకొని ప్రయివేటీకరణ నిలుపుదలకు కృషి చేయాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా ప్రయివేటీకరణకు సిద్ధపడితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు కార్మికులతోపాటు అన్ని తరగతుల ప్రజలు సిద్ధం కావాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (పెనుమల్లి మధు)<br>సిపిఐ(యం) | (వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (జాస్తి కిషోర్‌బాబు)<br>సిపిఐ(యంఎల్) | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (బి.బంగార్‌రావ్)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (బి.ఎస్. అమర్‌నాథ్)<br>యస్‌యుసిఐ(సి) | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |